నిద్ర లేవగానే ఎప్పుడూ కామాక్షి ధుమధుమ లాడుతూనే వుంటుంది. వంటపనులు చూసుకోవటం, పిల్లల్ని స్కూళ్ళకి పంపటం, మొగుడికి కాఫీ అందివ్వటం — అన్నీ నుదుటి మీద ముడతలతోనే శుభ్రంగా స్నానం చేసి, వెడల్పాటి జరీఅంచు చీరా, ముఖాన గుండ్రని బొట్టూ, యిన్ని వున్నా, ఆ విసుగూ, కోపం, కామాక్షిలో అందాన్ని తుడిచేశాయా యన్నట్లుంటుంది. "వెధవ పని! ఎంతకీ తెమలదు," అని సణుగుతూనే వుంటుంది. అంత విసుగుకీ మరి వయ స్సేమయినా మించిపోయిందా అంటే అదీ లేదు. ముప్ఫయిఅయిదు యింకా దాటలేదు.

"అమ్మా! నాన్న యింకా రాలే!" పెద్దకూతురు లేస్తూనే వేసిన మొదటి ప్రశ్న. అసలే మరిది ఈ రోజు వస్తున్నాడని మండిపోతున్న కామాక్షి ఈ ప్రశ్నతో తారాజువ్వలా లేచింది.

"ఏం! ఆగలేకుండా వున్నావా? చిన్నాయన వేంచేసేవరకు? పళ్ళా, బట్టలా! ఏం పట్టాగలడు కుంటివాడు?''

"అయితే అమ్మా? చిన్నాయనికి కాళ్లు లేవా?"

"రెండూనా?''

కొడుకు లిద్దరూ ఒకరు విడిచి ఒకరు ప్రశ్నల వర్షం కురిపించారు.

ఆ పిసివాళ్ళు చిన్నాన్నని ఎరుగరు. అత్తలంటూ, మామలంటూ చాలా మందిని చూశారుగానీ తండ్రి తాలూకు ఈ తమ్ముణ్ణి చూడలేదు. అందులో అతను కుంటివాడంటే వాళ్ళకి కుతూహలంగా వుంది. తండ్రి యీవేళ ఆఫీసుకి సెలవుపెట్టాడు. ఆ వచ్చేమనిషికి మంచం అదీ, ఒక ప్రత్యేకగదీ ఏర్పాటయింది. అమ్మేమో రోజూకంటే, మండి పడుతోంది. పాలగ్లాసులు వాళ్ళ నోటిదగ్గరే వున్నా యింకా బట్టలు అవీ తొడుక్కుని స్కూలికి వెళ్ళాలని లేదు. ఇంట్లోనే వుండి జరిగేదంతా చూడాలని వుంది.

రైలు గంట ఆలస్యం. రఘునాథం, స్నేహితుడు శ్రీహరీ ముందు టాక్సీలోంచి దిగారు. చేరోచెయ్యి సాయం యిచ్చి రామాన్ని దింపారు. పల్చని లాల్చీ, జుబ్బా, ఒత్తయిన క్రాపూ, చామన

కొమ్మూరి ఉషారాణి

చాయ, ఆరడుగుల ఎత్తు; రామం అంగ విహీనుడంటే నమ్మటం కష్టం. ముఖంలో వర్చస్సు వుందికానీ, ఆనందరేఖలు లేవు. కళ్ళల్లో చురుకుదనం కనబడుతున్నా, బరువుగా చాలా జాలిగా వున్నాయి ఆ చూపులు. అతను వరండాలో కొచ్చేసరికి, పిల్లలంతా బైటికి వచ్చి చూస్తున్నారు. ఇరుగు పొరుగుకూడా, కిటికీల్లోంచీ, వరండాల్లోంచీ టాక్సీకేసి చూస్తున్నారు.

కామాక్షి కాఫీకప్పుతో గదిలోకి ప్రవేశించింది. రామం ఒక్కడూ కూర్చుని సిగరెట్ తాగుతున్నాడు. ఒదిన గార్ని చూసి గౌరవ పూర్వకంగా నమస్కరించాడతను. కాలుతున్న సిగరెట్ బల్లమీద పెట్టాడు, కామాక్షి గ్లాసు అతనిచేతి కందివ్వలేదు. బల్లమీద పెట్టి దూరంగా వెళ్ళి నిలడింది.

"ప్రయాణం కులాసాగా జరిగిందా?"

నవ్వుతూ తల వూపాడు రామం.

"భోజనానికి మామూలు వంటేనా, మరేదయినా పత్యం డాక్టరు పుచ్చుకో మన్నారా?"

ఒకటి తరువాత ఒకటి యిలాటి ప్రశ్నలు; క్రొత్తగా వున్నాయి రామంకి. అవిడకి తన్ని గురించి ఎలాటి ఊహ లున్నా, ఈ తన రాక ఆవిణ్ణి కలవర పెట్టిందని మటుకు గ్రహించాడతను.

* * *

చిన్న చిన్న పనులే, రోజూ చేస్తున్నవే, కామాక్షికి ఎంతో బరువుగా వున్నాయి. యిప్పుడు విసుగు ఎక్కువయింది. పిల్లలమీద చెయికూడా చేసుకుంటూంది. భర్త పలకరిస్తే, అత నేదో తనని దెప్పిపొడుస్తున్నట్లు అనుమానంగా చూస్తుంది.

మరిది ఇంట్లో అడుగు పెట్టినప్పటి నుంచీ పని ఎక్కువైనమాట ఎలా వున్నా, మానసిక ఆందోళనతో మరింత కృంగిపోతోంది. కళ్ళ చుట్టూ నల్లని గీతలూ, తరుచు తలనొప్పి; ఆమె ఆరోగ్యం చెడుతోంది.

రఘునాథం ఏమనుకున్నాడో, ఓ రోజు రాత్రి కామాక్షి తల నిమురుతూ యిలా అన్నాడు.

"చూడు కాముడూ, వాడు రెండు రోజులుగా ఓ మాదిరిగా వుంటున్నాడు. లోపల ఏదో బెంగ పెంచుకుంటున్నాడు. నాన్నా, అమ్మా వుంటే వాడీరోజు యిలా వుండేవాడా? ఆ లోటు తీరుద్దామనే యిక్కడికి తెచ్చాను. కానీ లాభం లేకుండా పోతోంది. బి. ఎస్‌సి. దాకా చదివాడు. తెలివైనవాడు. ఆ కాలికి మరి కొన్నాళ్ళు కట్టు అలా వుంటే, బాగవుతాదని డాక్టర్లు అంటున్నారు. ఎవరిమీదా వాడు పూర్తి ఆధారపడ నక్కరలేదు; కానీ అదంతా మనం కొంచెం ఆదరంతో చూడాలి వాణ్ణి. నీకూ పనిభారం ఎక్కువైన మాట నిజమే. కానీ కొన్నాళ్ళ పాటు వాణ్ణి నీ అప్పుడుగా కాస్త కనిపెట్టి వుంచు."

"ఏవిటి అలా పారిపోతున్నావ్ ? మేం నీ దగ్గర కొస్తుంటే !"

"వీడి వాయిద్యం వినలేక ఊళ్ళోవాళ్ళంతా వెళ్ళగొడితే వీడొచ్చి నా చెట్టుకింద మొదలుబెట్టాడు. నే వినలేక, వాణ్ణి పంపలేక నేనే పారిపోతున్నాను."

కామాక్షి అమాంతం మంచంమీద లేచి కూర్చుంది. కళ్ళల్లో నీళ్ళు మెరుస్తున్నాయి.

"అయితే మీ రనే దేమిటి ? నేను గయ్యాళినా ? మీ తమ్ముణ్ణి మీ యింట్లో పెట్టుకు నేందుకు మధ్య నే నెవర్ని ? కొన్నాళ్ళేం, మీ యిష్టమొచ్చినన్నాళ్ళు పెట్టుకోండి. అయినా నా ఆరోగ్యం మటుకు బాగుండి ఏడిచిందా ? నా సంగతి ఆలోచించేవాళ్ళెవరూ లేరు !"

రఘునాధం పక్కకి తిరిగి ఆలోచిస్తున్నాడు.

"అన్నట్లు చెప్పటం మరిచా ! నాన్న ఉత్తరం రాశారు లలితని కాలేజీలో చేర్పించాలట. అదేమో యిక్కడికి వస్తానంటోందిట ! అయినా యిప్పు డెలా రాగలదు లెండి !"

"ఏం ? ఏమయిం దిప్పుడు. రమ్మను, ప్రయత్నిద్దాము... అక్కడ సీటు దొరకలేదా ?"

రఘునాధం తల వొంచుకునే అడుగుతున్నాడు.

"మార్కులు తక్కువ వచ్చాయో ఏదో, ఆ గొడవ నాకు తెలీదు. నాన్న మీకు రాస్తారు. మీరే జవాబు రాయండి.

కామాక్షి పక్కకి తిరిగిపడుకుంది అతను చాలా సేపు అలా మంచంమీద కూర్చునే వున్నాడు.

చెల్లెల్ని తీసుకువచ్చేందుకు స్వయంగా వెళ్ళింది స్టేషనుకి కామాక్షి. అత్యంత రూపవతి కాకపోయినా, చామనచాయగా సన్నగా, ఓ మాదిరిగా వుంటుంది లలిత. మెడమీదుగా ముడి, పువ్వుల పువ్వుల వాయిలుచీర, చేతిలో హ్యాండ్ బాగ్, నవ నాగరీకం అనవొచ్చు. రఘునాధం కి నమస్కరించి, పిల్లల్ని ముద్దాడుతూ, అక్కగదిలో సామాన్లు పెట్టించుకుంది లలిత. ఒచ్చినమనిషి తన తమ్ముడంటూ ఒకడు ఇంట్లో వున్నట్లు గుర్తించనన్నా లేకుండా, అక్కతో ఖబుర్లాడుతున్న లలిత వైఖరికి కించపడ్డాడు రఘునాధం. ఆరోజు రామం పను లన్నీ తనే చూడ వలసివచ్చింది. ఆదివారం కాబట్టి సరి పోయిందిగానీ, లేకపోతే ఏమయేది! ఆలోచనలో పడ్డా డతను.

సాయసంధ్యవేళ అప్పుడే స్నానం ముగించి జారుగా ముడేసుకుని వంటిం ట్లోకి ప్రవేశించింది లలిత. అక్క వొద్దని వాదిస్తున్నా, ఆమాట ఈమాట చెబుతూ సాయం చేస్తోంది.

"అమ్మా! నాన్నకి రెండు కప్పుల కాఫీ" గట్టిగా అరిచి వెళ్ళిపోయాడు కొడుకు. కాఫీ లలితే చేసింది. కప్పులు తీసుకుని, లేవబోయింది. "ఇలా తే తల్లీ! ఈ చాకిరీ నాకు తప్పదు కానీ మధ్య నీ కెందుకు! అసలే ప్రయాణం బడలిక."

లలిత ఆశ్చర్యపడినట్లు అక్కవంక చూసింది.

"ఆదివారంగా! స్నేహితు లొచ్చి వుంటారు" అన్నది సర్దుదా మన్నట్లు

బైటవా ళ్లెవరూ కారులే తల్లీ! ఒచ్చాడు ఒక రోగిష్ఠి, మొన్ననే. అన్నీ మంచానికందివ్వవలసిందే."

"ఎవరు?" అన్నట్లు చూసింది లలిత.

"ఆయనగారి ఒక్కగా నొక్క తమ్ముడు" మాట పూర్తి చేయకుండానే వెళ్ళిపోయింది కామాక్షి.

లలిత ఆలోచిస్తూ అక్కని అనుస రించింది. రామం గదిగుమ్మం వరకూ వెళ్ళి ఓ క్షణం ఆగింది. మళ్ళీ ముందుకు అడుగేసింది. గదిలో గోడకి ఆనుకుని మంచం, చిందరవందరగా పుస్తకాలూ, పత్రికలూ పడేసి వున్నాయి దానిమీద గదిమధ్య టీపాయి, చుట్టూ కుర్చీలు రఘునాధం పత్రిక చదువుతున్నాడు రామం చేతిలో చిన్న గడియారం మరమ్మత్తు చేస్తున్నాడు. కామాక్షి కప్పులు బల్లమీద పెట్టి తిరిగివస్తూ, చెల్లెల్ని చూసి ఆగింది. రఘునాధం తమ్ముడూ కూడా గుమ్మం వైపు చూశారు. లలిత సిగ్గుపడింది కొంగు వేలికి చుట్టుకుంటూ అలాగే నిలిచి పోయింది. రోగిష్ఠి అంటే ముక్కుతూ మూలుగుతూ మంచానికి అంటుకుపోయి వుంటా డనుకుంది. అదీ పసివా డను

కుందేగాని యిలా చెట్టంత మనిషని ఎలా అనుకోగలదు? పొద్దున్ననగా వచ్చింది, యీ ఒక్కగా నొక్క తమ్ముణ్ణి చూడకుంటే బావ నొచ్చుకుంటా డని తలపోసిందిగానీ, యిలా అక్క కళ్లెర్ర చేస్తుం దనీ, బావ ఆశ్చర్యపోతా డనీ, ఆ తమ్ముడు తన వొంక కళ్లు యింతింత చేసుకు చూస్తా డనీ ఏంతెలుసు లలితకి?

"రా లలితా," రఘునాధం పిలిచాడు. "ఇతను నా తమ్ముడు రామం. బి. ఎస్‌సి. చదివాడు. మొన్ననే వచ్చాడు."

లలిత వెళ్ళి ఖాళీకుర్చీలో కూర్చుంది.

"నా మరదలు లలిత బి ఏ ప్యాసయింది. పైచదువుకి వచ్చింది ''

ఇద్దరూ నమస్కరించుకున్నారు కామాక్షి అక్కణ్ణుంచి వెళ్ళిపోయింది ఓ పదినిముషాల్లో 'అమ్మడూ' అంటూ లోపల్నుంచి కేకేసింది.

ఆ రాత్రి అక్కపక్కన పడుకు నడిగింది లలిత.

"ఇంతకీ అతనికి జబ్బు ఏమిటి ?"

"కుంటివాడు. ఒక కాలు సగం కర్ర కాలు."

కామాక్షి ఆ ఒక్క వాక్యంలో తన మనసులో భారం అంత వెల్లడించింది

"అలాగా ?" లలిత ఆశ్చర్య పోయింది. ఆ రాత్రి చాలాసేపు నిద్ర పోలేదు ఆమె.

* * *

లలిత వచ్చిన పనేమో కాలేజీలో సీటు కొరకైనా, యింట్లో అక్కకి తోడుగా పనులు చేయటం, షికార్లకి సినిమాలకి వెళ్ళడంతో సరిపోతోంది. పిల్లల్ని ఆడిస్తోంది. వాళ్ళకి పాఠాలు చెబుతోంది; మధ్య మధ్య రామాన్ని కనుక్కొంటోంది. ఇదంతా గమనిస్తున్న రఘునాధం ఓ రోజు అడిగాడు.

"ఏమ్మా లలితా! నువ్వు ధరఖాస్తు వెంటనే పెట్టకపోతే సీటు దొరకటం కష్టం."

"నేను పెట్టను బావా."

"ఏం ?"

"ఉత్తినే. ఓ నాలుగు రోజు లుండి వెళ్ళిపోతాను"

"అదేం ? మరి మీ నాన్న..."

"ఉత్తరం రాశాను."

"అక్కయ్యతో..."

"చెబుతా."

"ఇంత త్వరగా మనసు మార్చుకున్నావేం ?"

లలిత బావను చూసి సమాధానం చెప్పకుండా వెళ్ళిపోయింది.

* * *

"ఇంత కడుపులో పెట్టుకుని దాచావా? ఏం, ఆయన తరఫువాళ్ళుండొచ్చా ? నా తరఫువాళ్ళుండకూడదా ? ఏం న్యాయమిది. నే నుండగా నీకేం సంకోచం? ఏం గతిలేక వచ్చావా ?" బ్రతిమాలింది కామాక్షి.

* * *

వంటింట్లో కూరలు తరుగుతూ ఆవేళ, అక్కచెల్లెళ్ళిద్దరూ మహజోరుగా కబుర్లాడుతున్నారు. కామాక్షి చేతులు తిప్పుకుంటూ చెబుతోంది. లలిత వుండి వుండి నవ్వుతోంది. ఉన్నట్లుండి లలిత ప్రశ్నించింది.

"ఇంతకీ నీ మరిదికి ఈ ఉపద్రవం ఎలా జరిగింది."

"ఆ! పో నిద్దూ పాడుగోల' మోటారు సైకిలుమీద వెళుతూ పడ్డాడుట, స్నేహితుడూ ఇతనూ. అంత ఒళ్ళు తెలియకుండా ఎలా వెళ్ళారో! బహూశః తాగివుంటా రని నా అనుమానం"

కామాక్షి గొంతు తగ్గించింది ఆ విషయంగురించి యింకా వినా లనివుంది లలితకి. కానీ అడగా లనుకున్న దేదో మర్నాడు రామాన్నే అడిగి తెలుసుకుంది అతను చెప్పింది ఆశ్చర్యంతో వింది తర్వాత ఏన్నో మాట్లు తలచుకుంది స్నేహితుణ్ణి రక్షించబోయి, గాయపడ్డ ఇతను తాగాడా ? ఈ దుస్థితికి కారణం పూర్వజన్మ ఫలం, తల వ్రాత అనే సరిపెట్టుకోవాలా ? భగవంతుడు స్వయంగా ఇతనికి నేరం విధించాడా ? రామం



సిగ్గయినా లేకుండా బజార్న అట్టా గంతులేసుకుంటూ పరిగెడతావేం !''

ముఖంలోకి చూసినప్పుడల్లా ఈ సమాధానాలకోసం వెదికేది లలిత.

*   *   *

''బావా ! నీవల్ల ఓ సహాయం కావాలి''

ఆఫీసు కాయితాలు తిరగేస్తున్న రఘునాధం కళ్ళజోడు సరిచేసుకుంటూ మరదలువొంక చూశాడు.

"కూర్చోమ్మా— ఏమిటది ?"

"నీ సలహా కావాలి."

లలిత అటూ ఇటూ చూసి అతని దగ్గిరగా వచ్చింది.

"నాకు వుద్యోగం చేయాలనివుంది."

రఘునాధం తలమీద ఎవరో కొట్టినట్లు ఉలిక్కిపడ్డాడు.

"నువ్వా ?... ఎందుకు ?''

"నాకు యింక చదువుకోవా లనిలేదు. ఉద్యోగ మేదైనా చేసుకుని స్వతంత్రంగా బ్రతకా లని వుంది.''

"నీకు మతేమైనా పోయిందా ? ఇప్పుడు నీ స్వతంత్రాని కేమయింది ? మీ నాన్న ఈ మాట వింటే మండిపోతాడు. అసలు పై చదువుకే ఎంతో కష్టంమీద ఒప్పుకున్నాడు."

"ఉద్యోగం చేయటంలో తప్పేముంది

బావా ? ఈ రోజుల్లో ఎంతోమంది అమ్మాయిలు ఉద్యోగాలు......''

"వాళ్ళమాట మన కెందుకు ? నీకు అవసరం ఏమిటి చెప్పు ? మీ కుటుంబంలో ఆడపిల్ల లిలా ఉద్యోగాలు చేసింది లేదు. నిక్షేపంలా మంచిచోట చూసుకుని స్థిరపడక నీకేం......''

రఘునాధం గొంతులో మందలింపు ధ్వనించింది. లలిత పలక్కుండా అలా నిలబడేవుండటం చూసి అతని మనసు చివుక్కుమంది.

''పోనీ ఏదో సరదాకోసం వుద్యోగం చెయ్యా లన్నా ఈ రోజుల్లో వుద్యోగాలు దొరకటం మహా కష్టంగావుంది. ట్రెయినింగూ అదీ లేకుండా వుత్త బి. ఏ. మటుకు ప్యాసయిన నీకు...''

"నువ్వేం సహాయం చెయ్యలేవా ?" లలిత సూటిగా అతని ముఖంలోకి చూసింది.

"నేనా ?..." అతని కీ ప్రశ్న చాలా చిత్రంగా వుంది.

ఆ సంభాషణ అంతటితో ముగిసి పోయినా, రఘునాధం ఆ విషయం భార్యకి చెప్పకుండా వుండలేకపోయాడు.

''నీ కేమయినా మతిపోయిందా ఏం ? రోజు రోజుకీ మరీ యిలాటి బుద్ధులు పుడుతున్నాయేం ? ఉద్యోగం చేస్తావ్ ? ఎవర్ని ఉద్ధరించేందుకు ? నీమీద ఎంత మంది ఆధారపడివున్నారు ?

అమ్మ కీ విషయం తెలిస్తే ఉరిపెట్టుకుంటుంది. పెళ్ళీ పెటాకులూ లేకుండా మిస్సమ్మలా వుండిపోతావా !''

లలితని పిలిచి నానా దులుపుడూ దులిపింది అక్క.

* * *

ఆవేళ కామాక్షి తలనొప్పి అని పడుకోవటంవల్ల, రామంకి లలితే అన్నం వడ్డించింది.

''మిమ్మల్ని ఒక్క మాట అడగొచ్చా?"

ఏమి టన్నట్లు చూసింది లలిత.

''ఊరి కెళ్ళిపోతున్నారుటగా, అన్నయ్య చెప్పాడు."

లలిత తల వొంచుకుంది.

''ఈ నాలుగురోజులు నన్ను ఎంతో ఆదరించారు. కృతజ్ఞత ఎలాచెప్పాలో తెలీడంలేదు."

రామం మాటలకోసం తడబడ్డాడు.

అయినా చదువుకునేందుకు అవకాశం వుండీ ఇలా వెళ్ళిపోవటం బాగులేదు ఈ అవకాశాలు మళ్ళీ రావుకూడా ?''

లలిత అతని మాటల్ని శ్రద్ధగా వింటూంది. రోజూ భోంచేశాక, కాసిని ఖబుర్లవీ చెప్పేమనిషి,ఆ రోజు త్వరగా గదిలోంచి వెళ్ళిపోయింది. కానీ ఆ మర్నాడు లలితకళ్ళు ఎర్రగా వున్నాయి మాటల్నీ, మనుష్యుల్నీ తప్పించుకుంటూ తిరిగింది రోజంతా.

మరో నాలుగు రోజులకి అనుకున్న ప్రకారం లలిత ప్రయాణం కట్టింది

బట్టలూ, పెట్టీ చాలా హుషారుగా సర్దింది. ఇరుగు పొరుగు దగ్గిర శలవు తీసుకుంది. అక్కని కౌగలించుకుని, మళ్ళా వస్తా నంది, బావకి నమస్కరించింది.

టాక్సీ వాకిట్లో ఆగింది. కామాక్షీ, భర్తా సామాన్లు కారులో పెట్టే హడా వుడిలో వున్నారు. లలిత చెప్పులు తొడు క్కుంటూ వెనక్కి తిరిగి రామం గదివై పొకసారి చూసింది. గుమ్మం వరకూ వెళ్ళి, కాస్సేపు ఆలోచిస్తూ అలా నిలబడి, మళ్ళీ వెనక్కి తిరిగి వచ్చేసింది. ఇవాళే కాదు, ఈ నాలుగు రోజులుగా ఆమె అలా చేస్తూనే వుంది.

లలిత వెళ్ళిపోయిన వెలితి ఆ యింటి నంతా ఆవరించింది ఆవేళ.

* * *

చెల్లెలు వెళ్ళిపోయిన బెంగ యింకా పోలేదు కామాక్షికి. దాదాపు నెల కావస్తున్నా, లలిత యింట్లో తిరుగుతు న్నట్లే, పలవరిస్తున్నట్లే వుంది. అదీ కాక, ప్రస్తుతం పనిభారం, బెంగలు ఎక్కువైన తనకి, లలిత లేని లోటు కొట్టవచ్చినట్లు కనిపిస్తోంది.

రఘునాధం ఆవేళ పొద్దున్నే వంటిం ట్లోకి వచ్చి, భార్యని తన గదిలోకి పిలిచాడు. చేతులు తుడుచుకుంటూ పరు గెత్తింది కామాక్షి.

"ఈ వారం నాకు బొంబాయి ప్రయాణం వుంది. వాడికి అక్కడ చిన్న ఉద్యోగం దొరికింది. అదే, రోజంతా కాదులే; కొన్ని గంటలు మాత్రం. జీతం ఎక్కువ లేకపోయినా, హాస్టలు అదీ ఏర్పాటు వుంది. నీకు తెలుసో లేదో, యిలాటి వాళ్ళకి ట్రైనింగ్ సెంటర్‌లూ అవీ వున్నాయి" కామాక్షి భర్త పక్కన కూర్చుని వింటోంది.

"ఏమో! అదృష్టం బాగుంటే మరో రెండు సంవత్సరాలకి వాడు పూర్తి మనిషి కాగలుగుతాడు. నాకు పంపా లని లేదు గానీ వాడే పట్టుదలగా వున్నాడు. వాడికీ యిలా వుండటం కష్టంగా వుంది కాబోలు. ఒప్పుకున్నాను."

కామాక్షికి తలమీంచి పెద్దభారం తీసిన ట్లయింది. గుండెలు వేగంగా కొట్టు కున్నాయి.

ఆ రోజు యింట్లో పను లన్నీ అతి తేలిగ్గా చకచక సాగిపోయాయి. కానీ ఆ మధ్యాహ్నం విశ్రాంతిగా పడుకున్న కామాక్షికి తండ్రి దగ్గిర్నుంచి యిలా ఉత్తరం వచ్చింది.

చి. సౌ. కామాక్షికి,

ఆశీర్వాదాలు.

ఈ ఉత్తరం రాయటానికి ముఖ్య

కారణం, అమ్మడు భవిష్యత్తు గురించి జరిగిన నిర్ణయం. దాని పెళ్ళి విషయమై రెండు సంవత్సరాలుగా నేను చేస్తున్న ప్రయత్నం నీకు తెలిసిందే. మొన్నను అన్ని విధాలా మంచి సంబంధం ఒకటి వచ్చింది. కానీ అమ్మడు నిరాకరించింది. దాని మనసులో మరేదైనా వుందేమో మీ అమ్మని కనుక్కోమన్నాను. నీ మరిది రామలింగేశ్వరరావుని చేసుకోవాలని వుందనీ, మరొకరిని చేసుకోమనే పక్షంలో, తన వివాహ ప్రసక్తి యిక తేవద్దనీ మాకు స్పష్టం చేసింది.

ఈ విషయం గురించి, అదీ, అబ్బాయీ, వారివారి మనస్సుల్లో నిశ్చయించుకున్నారుట. దానికి భగవంతుడు ఎలా రాశాడో ఏమో: ఈ పరిస్థితిని గురించి యిక తర్జన భర్జనలు చేసి లాభం లేదు. నేను చెప్పదలచుకుంది చెప్పి చూశాను. కానీ దాని మనసు యిక మార్చుకునే అవకాశం కనపడటం లేదు.

అమ్మడు ఏమంత చిన్నపిల్ల కాదు. చదువుకుంది. మంచీ చెడూ తెలుసు. తన భవిష్యత్తు తను నిర్ణయించుకోగల జ్ఞానము, వయస్సు వున్నాయి. ఈ కాలపు పిల్లల మనస్తత్వాలూ, ఆదర్శాలూ చాలా చిత్రంగా వుంటున్నాయి. వాటిని నిరోధించి మన భావాలు వాళ్ళమీద రుద్దటం అన్యాయమేమో! ఈ విషయం దాని అభీష్టానికి పూర్తి వదిలేశాను. అన్నిటికంటే ముఖ్య విషయం. మీ అమ్మ ఈ విషయాన్ని ఎంతో సహృదయంతో, శాంతంగా తీసుకుంది. ఏ అఘాయిత్యానికీ ఒడిగట్టక, అమ్మడు 'యిష్టమే' మనకి ముఖ్యమంది. ఇవాళే అల్లుడికి విడిగా ఒక ఉత్తరం రాస్తున్నాను.

వివాహం ఈ శ్రావణ మాసంలోనే చేయటం మంచిది. మంచి మహూర్తం ఇప్పట్లో మళ్ళీ లేదు. జవాబు రాయి

నాన్న"

కామాక్షి మెదడు పనిచేయటం ఆగిపోయింది. ఒక్క చెల్లెల్నే కాదు, తన తల్లి తండ్రుల్నీ అర్థం చేసుకోలేక పోయింది తను. సాయంత్రం భర్త ఆఫీసునుంచి వచ్చేవరకూ మరి లేవలేదు మంచంమీంచి.

సినిమాక్విజ్ జవాబులు

1 మేలుకొలుపు *2* ద్రోహి *3* దీక్ష